నీలగిరి నిత్యపద్యం
ఆటవెలది
సీరియల్లు జూసి సీ-రియలన్నట్లు
టీవిముందు జేరు శివగాను
పగలు,ద్వేషములను పాఠము విన్నట్లు
నేర్చుకొనుచునుండె నేటి జనులు
మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644
# నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 129 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 6-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00



## అద్వానీ రికార్డు బ్రేక్

- అత్యధిక కాలం హోంమంత్రిగా అమిత్ షా

**న్యూఢిల్లీ, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించినట్లుగానే హోంమంత్రి అమిత్ షా కూడా అత్యధిక కాలం హోంమంత్రిగా రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. మోదీ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఓ సరికొత్త రికార్డు నెలకొల్పారు. దేశ చరిత్రలో ఎవరూ అందుకోలేని అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం కేంద్ర హోంశాఖమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకూ బీజేపీ అగ్ర నేత ఎల్‌కే అద్వానీ పేరుతో ఉన్న రికార్డును షా బద్దలు కొట్టారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక అమిత్‌షా 2019లో కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. దీంతో షా వరుసగా రెండోసారి -మిగతా 2 లో

# రెండేళ్లు బయట చదివితే
# లోకల్ కాదా!

## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ


- పదేళ్లు స్టేట్ లో ఉండి... రెండేళ్లు బయటకు వెళ్తే అన్వారులా
- తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ
- రెండేళ్లు బయట ఉన్నంత మాత్రాన స్థానికేతరుడా?
- ప్రభుత్వ తీరును ప్రశ్నించిన చీఫ్ జస్టిస్త్ గవాయ్
- తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం

**న్యూఢిల్లీ,ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసంది. దీనిపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థుల పిటిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొందించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు.
-మిగతా 2 లో





## అమెరికాకు భారత్ కౌంటర్

- రష్యా నుంచి దిగుమతులను మీరెందుకు ఆపలేదు..

**న్యూఢిల్లీ,**

రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను నిలిపివేయకపోవడంపై అమెరికా, ఐరోపా దేశాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. యుద్ధంలో ఉక్రెయిన్ పౌరుల ప్రాణాలు పోతున్నా భారత్ పట్టించుకోవడం లేదని అమెరికా విమర్శిస్తోంది. అయితే అమెరికా, ఐరోపా దేశాలు తనను టార్గెట్ చేసుకోవడంపై భారత్ మండిపడింది.ఆయా దేశాలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. అణు పరిశ్రమకు అవసరమైన యురేనియం హెక్సాఫ్లోరైడ్‌ను, విద్యుత్ వాహనాలు, ఎరువుల తయారీకి అవసరమైన పలేడియంను రష్యా నుంచి అమెరికా ఎందుకు దిగుమతి చేసుకుంటోందని ప్రశ్నించింది.
-మిగతా 2 లో

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు



- తీర్మానాన్ని ఆమోదించిన రాజ్యసభ

**న్యూఢిల్లీ,ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. మంగళవారం రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఉదయం, ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని ఎగువ సభలో -మిగతా 2 లో




## ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

- ధరాలి గ్రామంపై విరుచుకుపడ్డ వరద
- జలప్రవాహానికి నలుగురు మృతి
- వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు
- సిఎం పుష్కర్ సింగ్ ధామితో ప్రధాని, హోంమంత్రి ఆరా

**డెహ్రాడూన్ ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ఇక్కడి ధరాలీ గ్రామంపై జలప్రవాహం విరుచుకుపడింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు సమాచారం. దాదాపు 50 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని, 20-25 హోటళ్లు, నివాసాలు కొట్టుకుపోయి ఉండొచ్చని స్థానికులు పేర్కొంటు-న్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. కుంభవృష్టి కారణంగా ఎగువ ప్రాంతమైన ఖీర్‌గఢ్ నుంచి మెరుపు వరదలు సంభవించి నట్లు సమాచారం. -మిగతా 2 లో

# కాళేశ్వరం
# కక్షసాధింపు కమిషన్



- కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టే లక్ష్యంతో విచారణ
- అసెంబ్లీలో చర్చకు పెడితే ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం
- తుమ్మడిహట్టి వద్ద నీళ్లు లేవని కేంద్రమే చెప్పింది
- తెలంగాణ భవన్‌లో హరీష్ రావు ప్రజెంటేషన్
- ఇదంతా కుట్రల నివేదిక అని కొట్టి పారేసిన హరీష్ రావు

**హైదరాబాద్ ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. గత 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధనంగా మారాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. -మిగతా 2 లో



## నేడు జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా

- బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఆందోళన
- గురువారం రాష్ట్రపతిని కలసి వినతిపత్రం సమర్పణ
- మంత్రి వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ వెల్లడి

**న్యూఢిల్లీ,**
పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మంగళవారం ఆందోళన చేపట్టారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే లోక్‌సభలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మానాలు ఇచ్చారు. మరోవైపు.. కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి భారీగా చేరుకుంటున్నారు. ఇప్పటికే ఢిల్లీకి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ కీలక నేతలు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలిపారని డిమాండ్ చేశారు. ఇప్పటికే ముసాయిదాని రాష్ట్రపతికి పంపించామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపాలని మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. 50శాతం పరిమితిని ఎత్తివేయాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి -మిగతా 2 లో

## ఈవిఎంల పై విశ్వసనీయత పోయింది

- బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరపండి
- బీహార్ రాష్ట్ర తో దీనిని ప్రారంభించండి
- కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీలో బిఆర్ఎస్ డిమాండ్

**న్యూఢిల్లీ,**

భారతదేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు . బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేటీఆర్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ నేతల బృందం కేటీఆర్ నేతృత్వంలో ఈసీ అధికారులతో సమావేశం -మిగతా 2 లో

## రాహుల్ వ్యాఖ్యలు సమర్థనీయమే



- ఇండియా కూటమి పార్టీల మద్దతు

**న్యూఢిల్లీ, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారత్ జోడో యాత్ర సమయంలో దేశ సైన్యంపై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు సోమవారం మందలించింది. అయితే రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని, రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనంటూ ఇండియా కూటమిలోని పలు పార్టీలు -మిగతా 2 లో

## ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం



- చేతల ప్రభుత్వమని చేసి చూపుతున్నాం
- ఐటీ, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**మేడ్చల్,ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలంగాణ ఐటీ-, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మాటలతో కాకుండా పనుల చేసి తమది చేతల ప్రభుత్వమని చెబుతున్నామని అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని -మిగతా 2 లో

# రెండేళ్లు బయట చదివితే లోకల్ కాదా.!

(మొదటి తరువాయి)

రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని ప్రశ్నించారు. 2014లో నిబంధనలు తీసుకొచ్చారు.. అప్పుడు ఈ రెండు, నాలుగేళ్ల సమయం గురించి అందులో ప్రస్తావించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. 2024లో తీసుకొచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని వాదనల సందర్భంగా సీజేఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. కోటా, దుబాయ్ లాంటి ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లిన విద్యార్థులకు స్థానికత వర్తించదంటే ఎలా? ఒక విద్యార్థి తెలంగాణలో పుట్టి పెరిగి.. రెండేళ్లు బయట చదువుకున్నంత మాత్రాన కోటా వర్తించదంటే ఎలా? ప్రతి విద్యార్థి 371డి అధికరణం గురించి తెలుసు కోవాలన్నట్టుగా మీ వాదనలు ఉన్నాయి. నిరక్ష రాస్యులైన తల్లిదండ్రులు ఉంటే.. 8వ తరగతిలోనే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్న విధంగా మీ వాదనలు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పలు రాష్ట్రాల్లోస్థానిక వ్యవహారం పలు విధాలుగా ఉందని రాష్ట్రపభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ అన్నారు. పలు రాష్ట్రాల్లో స్థానికత వ్యవహారం పలు విధాలుగా ఉందన్న రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ. అస్సాంలో 7 సంవత్సరాల నిబంధన ఉందని గుర్తు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో పేద, మధ్యతరగతి వాళ్లకు జరుగుతున్న ఉపయోగాన్ని విస్తృత కోణం నుంచి చూడాలని, అందుకు తగిన విధంగా నిర్ణయం తీసుకోవాలని సింఘ్వీ కోరారు. వాదనల అనంతరం తీర్పు రిజర్వు చేస్తున్నట్టు సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం తెలిపింది.

# ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

(మొదటి తరువాయి)

ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎస్‌డీఆర్‌ఎఫ్ రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారత సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఎన్డీఆర్‌ఎఫ్, ఐటీబీపీ బృందాలు ఘటనా స్థలానికి బయల్దేరి రంగంలోకి దిగినట్లు- సమాచారం.

ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామీ దిగ్భ్రం÷-రతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయంలో సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు- వెల్లడించారు. ఉత్తరకాశీ ప్రాంతంలోని ధరాలీలో కుండపోత వర్షాల వల్ల భారీ నష్టం జరిగిందనే వార్త చాలా బాధాకరమన్నారు. ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికార బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యల్లో నిమగ్నమై పనిచేస్తున్నాయని తెలిపారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలిస్తున్నట్లు- తెలిపారు. బాధిత ప్రజలకు సాధ్యమైనంతగా అన్ని విధాలా సహాయం అందిస్తామన్నారు. అందరూ సురక్షితంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. మరోవైపు.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సీఎం ధామీకి ఫోన్ చేసి స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. కేంద్రం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ధరాలీ ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రధాని మోదీ సంఘీభావం ప్రకటించారు. ముఖ్యమంత్రి పుష్కర్ ధామీతో మాట్లాడి వివరాలు ఆరా తీసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో సహాయ బృందాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండే ధరాలీగ్రామం మెరుపు వరదలకు పూర్తిగా కొట్టుకు పోయింది. సముద్రం మీద పడిందా అన్న స్థాయిలో మేఘం వర్షించింది. దీంతో నీరు, అక్కడున్న మట్టి కలిసి భారీ ఎత్తున బురద వరద ధరాలిని కప్పేసింది. దీంతో ఇప్పుడు ఆ ప్రదేశం మరు భూమిని తలపిస్తోంది. చార్‌ధామ్ యాత్రికులు ఎక్కువగా ఈ గ్రామాన్ని సందర్శిస్తుంటారు. యాపిల్స్‌కు ప్రసిద్ధిగాంచిన ఉత్తరాఖండ్‌లోని హర్సిల్ లోయ ఇక్కడకు కేవలం 6 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఇది ఉత్తరాఖండ్‌లో మారుమూల ఉన్న అత్యంత రమ్యమైన ప్రదేశాల్లో ఒకటి. దీని సమీపం నుంచే భాగీరథి నది ప్రవహిస్తోంది. రిషికేశ్ నుంచి బయల్దేరి చంబా, ఉత్తరకాశీ, హర్సిల్ మీదుగా ఇక్కడికి వెళ్లవచ్చు. సముద్రమట్టానికి దాదాపు 2,680 మీటర్ల ఎత్తున ఈ ప్రదేశం ఉంది. ఇక్కడి నుంచి గంగోత్రి ధామ్ కేవలం 20 కిలోమీటర్ల దూరం. గ్రామం మధ్య నుంచి జాతీయ రహదారి వెళుతుంది. చార్‌ధామ్ సహా ఇతర తీర్థయాత్రల సీజన్‌లో ధరాలీ గ్రామానికి సందర్శకులు భారీ సంఖ్యలో వస్తుంటారు. ఇక్కడ పెద్ద సంఖ్యలో లాడ్జిలు, అతిథి గృహాలున్నాయి. తక్కువ ధరలకే వసతి లభిస్తుండటంతో.. యాత్రికులు వీటి వైపు మొగ్గుచూపుతారు. ఇక్కడి నుంచి 32 కిలోమీటర్ల దూరంలో నీలాంగ్ లోయ ఉంది. భారత్-టిబెట్ మధ్య వ్యాపారం జరిగే పాత మార్గం ఇక్కడి నుంచి వెళుతుంది. ఇక్కడ రాత్రిళ్లు బస చేయడానికి అనుమతి లేదు. ఈ ప్రదేశాలను వీక్షించాలన్నా అటవీశాఖ అనుమతి ఉండాలి. ఇక ధరాలీ సమీపంలోని హార్సిల్ లోయలో భారీ విస్తీర్ణంలో యాపిల్ తోటలున్నాయి. చార్‌ధామ్ యాత్రికులు గంగోత్రికి వెళ్లే సమయంలో ఇక్కడ ఉండేందుకు ఇష్టపడతారు. కేదార్ తాల్ ప్రదేశానికి టెక్కింగ్‌కు వెళ్లేవారికి ఈ ప్రాంతం బేస్‌క్యాంప్‌గా ఉంటుంది. ధరాలీ గ్రామం సమీపంలోని ఖీర్‌గఢ్ నదీ పరివాహక ప్రదేశంలో భారీ వర్షం కారణంగా నీరు నిలిచింది. ఇది ఒక్కసారిగా ధరాలీ మార్కెట్ ప్రదేశంపై విరుచుకుపడింది. ఆగస్టు 10వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా చోటు-చేసుకున్న మెరుపు వరదల్లో 20 నుంచి 25 హోటళ్లు, హోమ్‌స్టేలు కొట్టు-కుపోయాయి.

అతి తక్కువ సమయంలో అత్యంత తీవ్రమైన వర్షపాతం నమోదు కావడాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ముఖ్యంగా గంటలోపు 20 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో 10 సెంటీ-మీటర్లకు పైగా వర్షం కురిస్తే దానిని క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటు-ంటారు. ఇక 5 సెంటీ-మీటర్ల కంటే తక్కువ ఉంటే వాటిని మినీ క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటాం. ఇటు-వంటి వర్షాలు సాధారణంగా పర్వతాలు, కొండ ప్రదేశాల్లో కురుస్తుంటాయి. ముఖ్యంగా హిమాలయాల్లో తరచూ వీటిని చూడొచ్చు. భారీ ప్రాణ, ఆస్తి నష్టాలకు దారితీసే ఈ క్లౌడ్‌బరస్ట్‌లు గతంలోనూ చోటు చేసుకొన్నాయి.

# కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్

(మొదటి తరువాయి)

ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650 పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం అని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరా గాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని హరీష్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే, సర్ ఆర్థర్ కాటన్‌ను ఎలా పూజిస్తారో, భవిష్యత్తులో కేసీఆర్‌ను కూడా అలాగే పూజిస్తారు. సీఎం రేవంత్‌కీ ఇది తెలుసు. అందుకే మొన్న గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టాడని అన్నారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని హరీష్ ఆరోపించారు. ఆ నిర్ణయాన్ని మార్చి మెడిగడ్డకు తీసుకెళ్లిన విషయాన్ని సీడబ్ల్యూసీ కూడా ఆమోదించింది. కాళేశ్వరం డిపిఆర్‌లో అన్నీ క్లియర్‌గా చెప్పాం. నీళ్లు లేక మార్పులు చేయాల్సి వస్తుందని బహిరంగంగానే ప్రకటించాం. కేబినెట్ నిర్ణయం ప్రకారమే ఇది జరిగింది. 2016 జూన్ 3న కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తి వివరణ ఇస్తామని హరీష్ సవాల్ విసిరారు. మీకు దమ్ముంటే మైక్ కట్ చేయకుండా మాట్లాడనివ్వాలి. ఆధారాలతోనే చర్చిస్తాం. ఇవాళ కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. తెలిస్తే ఇంకా ఆధారాలు సేకరించేవాళ్లం అని వ్యాఖ్యానించారు. ఈ నివేదికలు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే, రాజకీయ కక్షలు

తీర్చుకోవడానికేనని హరీష్ తేల్చి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని పార్టీ జిల్లా కార్యాలయాల్లో కార్యకర్తలు చూసేలా ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను హింసించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు. మహారాష్ట్రతో చారిత్రక ఒప్పందం చేసుకుని కాళేశ్వరం నిర్మించాం. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా నిర్మించిందా..?. ధవళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కాటన్ మీద కూడా ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం కమిషన్ వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్‌ను కూడా భవిష్యత్ తరాలు దేవుడిగా కొలుస్తాయి. కాళేశ్వరం కమిషన్ పేరుతో వండి వార్చిన నివేదికను బయట పెట్టారు. మొత్తం నివేదికను బయటపెట్టలేదు. వాస్తవాలు బయటపెట్టాలన్నదే మా ఉద్దేశం. సీఎం రేవంత్‌రెడ్డి పాలన గాలికి వదిలేసి రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారు. డబ్బులు దండుకునేందుకు కమిషన్లు, ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు కోసం రాజకీయ కమిషన్లు. రాష్ట్ర మంతా కమిషన్లమయం చేశారు. కాంగ్రెస్, భాజపా కలిసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు మూడు సార్లు దెబ్బతిన్నా అక్కడకు ఎన్డీఏఎస్ఏ వెళ్లలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని కాళేశ్వరం కమిషన్ నివేదిక బయటపెట్టారు. కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ పిలవదు అని మొదట అన్నారు..ఆ తర్వాత రాత్రికి రాత్రే కమిషన్ గడువు పెంచారు. పూర్తి నివేదిక బయటపెట్టి అసెంబ్లీలో చర్చ పెడితే... చీల్చి చెండాడుతాం. నచ్చిన పేరాలు లీకులు... నచ్చని నాయకుల్ని బాధ్యులు చేసినట్లు- ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇచ్చింది, నివేదిక నిజమైతే కేంద్ర ప్రభుత్వాన్ని, అధికారుల్ని తప్పుపట్టినట్లే. ఒక వైపే చూసి, ఒక వైపే విని, ఒక వైపే నిల్చుని ఇచ్చిన నివేదికలా కనిపిస్తోంది. నివేదిక ఒక ట్రాష్.. ఆధారాలు లేని ఆరోపణలు. ప్రాజెక్టుపై ఒక సీఎం సమీక్ష చేయడం ఆయన బాధ్యత.. రాజకీయ జోక్యం ఎలా అవుతుంది? చరిత్రలో ఇలాంటి కమిషన్లు చాలా వచ్చాయి.

# ఈవిఎంల పై విశ్వసనీయత పోయింది

(మొదటి తరువాయి)

అయింది. దేశంలో ఎన్నికల వ్యవస్థ, నూతన సంస్కరణలు, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగానే టిఆర్ఎస్ పార్టీని సమావేశానికి ఆహ్వానించింది. కేంద్ర ఎన్నికల సంఘంతో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ బృందం పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేసింది.. భారత్ లో ఈవీఎంల ద్వారా జరుగుతున్న ఎన్నికల పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో, ఈవీఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. నవంబర్ లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు- కేటీ-ఆర్ తెలిపారు. అంతేకాదు ఎన్నికలు వస్తే చాలు రాజకీయ పార్టీలు అడ్డగోలు వాగ్దానాలు చేస్తున్నాయని, వాటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోతే చర్యలు కూడా తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని బిఆర్ఎస్ కోరింది. మరోపక్క బీహార్ లో జరిగిన ఓట్ల జాబితా సమగ్ర సర్వేపై కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినట్లు- తెలిపారు. ముఖ్యంగా ఓట్లు-తొలగించేటటువంటి ప్రక్రియను బూత్ స్థాయి నుంచి అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఏర్పాటు- చేసి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనర్హుడికి ఒక ఓటు- వచ్చినా సరే, ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు- కోల్పో వద్దన్నారు కేటీ-ఆర్. ఎన్నికల గుర్తులు నుంచి తమ పార్టీ సింబల్ అయిన కార్ గుర్తును పోలి ఉన్న గుర్తులను తక్షణమే తొలగించాలని.. గతంలో జరిగిన పలు ఎన్నికల్లో పోలివున్న గుర్తులవల్ల తమ పార్టీ అభ్యర్థులు నష్టపోయారని కేటీఆర్ గుర్తు చేశారు..

# అద్వానీ రికార్డు బ్రేక్

(మొదటి తరువాయి)

కూడా హోంశాఖ బాధ్యతలనే స్వీకరించారు. దీంతో షా హోంశాఖ బాధ్యతలు స్వీకరించి నేటికి ఆరు సంవత్సరాల 64 రోజులు పూర్తైంది. దాదాపు 2,194 రోజులు అమిత్ షా హోం మంత్రిగా పనిచేశారు. ఫలితంగా బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ రికార్డును షా బద్దలుకొట్టారు. 1998-1999, 1999-2004 వరకూ ఎల్‌కే అద్వానీకేంద్ర హోం మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. దాదాపు 2,193 రోజులు అద్వానీ ఈ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఆ రికార్డును అమిత్ షా అధిగమించారు. ఇక కేంద్ర హోం శాఖ బాధ్యతలు చేపట్టిన అమిత్ షా తన హయాంలో ఆర్టికల్ 370 రద్దు సహా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా దేశంలో నక్సలిజంపై ఉక్కుపాదం మోపుతున్నారు. మొత్తంగా అమిత్ షా అత్యధిక కాలం హోంమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా రికార్డు నెలకొల్పాలరు.

# అమెరికాకు భారత్ కౌంటర్

(మొదటి తరువాయి)

రష్యా నుంచి మీరు దిగుమతులు చేసుకుంటే ఒప్పు, మేం దిగుమతులు చేసుకుంటే తప్పా అని నిలదీసింది. ఉక్రెయిన్ ఘర్షణ అనంతరం-అంతర్జాతీయ విపణిలో తలెత్తిన పరిస్థితుల వల్లే దేశీయ ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నామని భారత విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. తమ దేశ ప్రయోజనాల పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

(మొదటి తరువాయి)

ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు కింద అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద అమలులోకి వచ్చే ఈ నిర్ణయం ప్రకారం.. రాష్ట్రపతి పాలన పొడగించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన భారత గెజిట్‌లో ప్రచురించబడిన ఈ ప్రకటన, మణిపూర్ శాసనసభ అధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపి వేస్తుందని పేర్కొంది. ఈ ఉత్తర్వు ప్రకారం, గవర్నర్ అధికారాలను ఇప్పుడు రాష్ట్రపతి ఉపయోగిస్తారు. రాష్ట్ర శాసనసభ అధికారాన్ని పార్లమెంటు- స్వీకరిస్తుంది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయలేనప్పుడు సాధారణంగా రాష్ట్రపతి పాలన విధిస్తారు. రాష్ట్రపతి పాలన విధించడం పార్లమెంటరీ ఆమోదానికి లోబడి ఆరు నెలల వరకు ఉంటుంది. ఈ కాలంలో, కేంద్ర ప్రభుత్వం పాలనను పర్యవేక్షిస్తుంది. కొత్త అసెంబ్లీని ఎన్నుకోవడానికి కొత్తగా ఎన్నికలు జరగవచ్చు. మణిపూర్‌లో జరిగిన అశాంతిలో ప్రధానంగా మెజారిటీ- మెయిటీ- కమ్యూనిటీ-, మైనారిటీ- కుకి-జోమి తెగల మధ్య ఘర్షణలు జరిగాయి. ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగ కోటాలు ఇంకా భూమి హక్కులకు సంబంధించిన వివాదాలపై ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ హింస వందలాది మంది మరణానికి దారితీసింది. సుమారు 60,000 మంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో అక్కడ శాంతిభద్రతలను కాపాడేందుకు కేంద్రం రాష్ట్రపతి పాలనకు మొగ్గుచూపింది.

# నేడు జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా

(మొదటి తరువాయి)

రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించారని చెప్పుకొచ్చారు. బుధవారం జంతర్ మంతర్ వద్ద దాదాపు 20,000 వేల మందితో ఆందోళన నిర్వహిస్తున్నామని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందని ఉద్ఘాటించారు. మైనార్టీలను అడ్డుగా చూపుతూ బీసీలకు రిజర్వేషన్లు అడ్డుకోవడం సరికాదని మంత్రి వాకిటి శ్రీహరి హితవు పలికారు. బీజేపీ ఎమ్మెల్యేలు తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సపోర్టు చేశారని.. ఢిల్లీలో ఎందుకు మిన్నకుండిపోయారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హైదరాబాద్‌లో కాకుండా ఢిల్లీలో ధర్నా చేయాలని సూచించారు. అసలు బీసీ రిజర్వేషన్ విషయంలో కవితకు ఏం సంబంధమని నిలదీశారు. కల్వకుంట్ల కుటుంబంలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదని విమర్శించారు. పార్లమెంట్‌లో ఎంపీల వాయిదా తీర్మానాలు, ధర్నా, గురువారం రాష్ట్రపతిని కలుస్తామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# రాహుల్ వ్యాఖ్యలు సమర్థనీయమే

(మొదటి తరువాయి)

అభిప్రాయపడ్డాయి. జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని నొక్కి చెప్పాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన సభాపక్ష నేతలు సమావేశమై చర్చించారు. రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది. దీన్ని అన్ని పార్టీల నేతలూ అంగీకరించారు.

# ఇచ్చిన హామీలుఅమలుచేస్తున్నాం

(మొదటి తరువాయి)

ఐదు మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ మనుచౌదరితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని చెప్పారు. పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నా మన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 వేల రేషన్ కార్డులు అందించామని.. మరో 60 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తికాగానే అందజేస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో 'మీ సేవ' కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ-హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ-లు ఏర్పాటు- చేసి వారికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు- తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వజ్రేష్ యాదవ్, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## 2025 ఆగస్టు 6, బుధవారం




**మాసం పక్షం**
శ్రావణ మాసం (అమాంత)
శుక్లపక్షం
**తిథి**
ద్వాదశి - రాత్రి 10:48 వరకు
త్రయోదశి - తరువాత ప్రారంభం
**నక్షత్రం**
ఉత్తరాషాఢ -రాత్రి 11:53 వరకు
శ్రవణం- ఆ తర్వాత ప్రారంభం
**శుభ సమయాలు**
బ్రహ్మ ముహూర్తం: 4:27 - 5:13
అభిజిత్ ముహూర్తం: 12:00 - 12:52
అమృతకాలం: రా. 3:44 - 5:33
**అశుభ సమయాలు**
రాహుకాలం: 12:28 - 2:04
యమగండం: 7:38 - 9:15
గులిక కాలం: 10:52 - 12:28
దుర్ముహూర్తం: 12:51 - 1:43
వర్జ్యం: రా. 3:44 - 5:33

# పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అమలు చేయాలి



**కరీంనగర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం ఈరోజు పెన్షనర్స్ భవన్‌లో జరిగింది. సమావేశంలో జిల్లా అధ్యక్షులు మోసం అంజయ్య, ప్రధాన కార్యదర్శి దామెర మహేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు అందించే పథకాన్ని వెంటనే అమలు చేయాలని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఈ సేవలు అందుబాటులో ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు కరువు భత్యాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పీఆర్సీ అమలులో జాప్యం వంటి అంశాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "ఉద్యోగ విరమణ అనంతరం పెన్షనర్లు కుటుంబ బాధ్యతలతో ఇబ్బందులు పడుతున్నారు. బెనిఫిట్స్ ఆలస్యం కావడం వల్ల చికిత్సలు కూడా వాయిదా పడుతున్నాయి" అని మహేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఆగస్టు 15 తర్వాత ఉద్యమ కార్యాచరణను ఉధృతం చేయనున్నట్లు సంఘం నేతలు తెలిపారు. సమావేశంలో మండల, నగర శాఖల ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, మండల శాఖల ప్రతినిధులు, మొత్తం 300 మంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

### పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే బక్కని



**షాద్‌నగర్, ఆగస్టు 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని శివ మారుతి అయ్యప్పస్వామి దేవాలయంలో 13 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పుణ్యకార్యానికి ముఖ్య అతిథులుగా హాజరైన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, అర్చకులు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, గ్రంధాలయ కమిటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, దాస కృష్ణయ్య, వీరేశం మురళీమోహన్ (అప్పి), పాండు నీరటి వాసు, మాణిక్యం, రామ్ భూపాల్ గోపాల్, ఆనంద్, నల్లమోని శ్రీధర్, పోలేపల్లి సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఇంటింటికి బీజేపీ'కి మంచి స్పందన

**యాచారం,ఆగస్టు 05 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించేందుకు ప్రారంభించిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మండల ఎన్నికల ప్రభారి బోసుపల్లి ప్రతాప్ అన్నారు. మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో అన్ని అభివృద్ధి పనులు కేంద్రం ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే జరుగుతున్నాయని ఇంకా గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రానున్న స్థానిక ఎన్నికలలో బిజెపి సర్పంచులను, బిజెపి ఎంపీటీసీ గెలిపించాలని కోరారు . తరువాత గ్రామాలలో నరేంద్ర మోడీ నిధులతో జరిగిన అభివృద్ధి పనులకు సంబందించిన కరపత్రాలు ఇవ్వడం జరిగింది. మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షులు కార్యక్రమం యాచారం మండలం అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ , నందివనపర్తి గ్రామం లో నిర్వహించారు. పోలింగ్ బూత్ పరిధిలోని ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సాధించిన విజయాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా, ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమం 2 వ



రోజు నందివనపర్తి గ్రామం లో నిర్వహించడం జరిగింది, 30,31,32,33 బూత్ అధ్యక్షులు భద్రమోని సురేష్,ఏడ్ల శ్రీకాంత్, పంతం మధుకర్ గజ్జ మధుకర్,ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమనికి ముఖ్య అతిథులు బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మండల ఎన్నికల ప్రభారీ బోసుపల్లి ప్రతాప్ , బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండల ఎన్నికల కన్వీనర్ మేకల యాదగిరి రెడ్డి , రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ , బీజేపీ సీనియర్ నాయకులు నరెడ్ల వెంకట్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగికర్ రమేష్, నల్లవెల్లి మాజీ సర్పంచ్ దేరంగుల రాజు, నంది వనపర్తి మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్, బీజేపీ ప్రధాన కార్యదర్శి కొండూరు రామనాథం, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కొండాపురం నాగరాజు, కొండాపురం బాలరాజు కలిసి ఇల్లు ఇల్లు తిరిగి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు .ఈ కార్ర్యమంలో బీజేపీ రాష్ట్ర , జిల్లా మండల నాయకులు మాజీ సర్పంచ్ లు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# అమృత తండా నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే



**ఫతేనగర్, ఆగస్టు 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఫతేనగర్ డివిజన్‌లోని అమృత తండాలో వర్షాల కారణంగా తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు మానవతా దృక్పథంతో అండగా ఉండాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి తండా ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, గతంలో కొంతమందికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించామని, మిగిలినవారికీ కైతలాపూర్‌లో అందుబాటులో ఉన్న ఇళు ్ల కేటాయించాలని సూచించారు. వర్షం వచ్చినప్పుడు నాలా పొంగిపొర్లి నివాసాలు నీట మునిగిపోతున్నాయని, సమస్యను పై అధికారులతో చర్చించి పరిష్కారం దిశగా కృషి చేస్తానని కమిషనర్ అపూర్వ చౌహాన్ హామీ ఇచ్చారు.

# యూరియాను అవసరానికి తగ్గట్టే వాడండి: ఏవో ఉమాపతి



**ఎలిగేడు, ఆగస్టు 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారి ఉమాపతి రైతులకు సూచనలు చేశారు. వ్యవసాయ భూమి ఆధారంగా మాత్రమే యూరియా బస్తాలు ఇవ్వాలని, అధికంగా వాడితే పంటలకు హానికరం అవుతుందని తెలిపారు. మండలంలో 2850 బస్తాలు అందుబాటులో ఉండగా, మొదటి దఫా పంపిణీ పూర్తయిందని చెప్పారు. రెండో దఫాలో నానో యూరియాను పిచికారి చేయడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని సూచించారు.

# అందెల నివాసానికి హర్యానా మాజీ గవర్నర్ దత్తన్న



**బాలాపూర్, ఆగస్టు 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లో.. అందెల శ్రీరాములు యాదవ్ యాదవ్ మాట్లాడుతూ..ఇటీవల హర్యానా గవర్నర్ పదవీ విరమణ పొందిన బండారు దత్తాత్రేయ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి విచ్చేసిన సందర్భంగా శ్రీరాములు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ , మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి గారు, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల అధ్యక్షులు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం



**మహేశ్వరం, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బాలాపూర్ వైబీఆర్ ఫంక్షన్ హాల్‌లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. వారికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ తీగల అనిత రెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.

# అచ్చంపేట అభివృద్ధికి ఎమ్మెల్యే వంశీకృష్ణ కృషి



**అచ్చంపేట, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రజాసేవలో నిత్యం శ్రమిస్తున్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు చేరవేస్తూ, ఇందిరమ్మ పాలనను గుర్తు చేస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ, నాగర్‌కర్నూల్ జిల్లాను రాష్ట్రంలో గుర్తింపు పొందేలా నడిపిస్తున్న వంశీకృష్ణకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు రాజగోపాల్. కాంగ్రెస్ అంటే సంక్షేమం సంక్షేమం అంటే కాంగ్రెస్ అని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర్ల డిమాండ్ ను అమలు చేయాలి

**దేవరకొండ,ఆగస్టు 05(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ వడ్డెర కులాన్ని బీసీ, ఏ నుండి తీసివేసి ఎస్టీ జాబితాలో చేర్చాలని నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీ ఇరగ దిండ్ల కృష్ణ పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి కార్పొరేషన్ కు 20 కోట్లు రిలీజ్ చేయాలి ,వడ్డెర కులానికి తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు కమ్యూనిటీ హాల్ కట్టించాలని,రాళ్లు కొట్టుకొని ఇదే వృత్తిగా జీవనం సాగిస్తున్న వడ్డెర కులానికి అనుకోకుండా ప్రమాదం జరిగితే 50



లక్షలు చెల్లించాలని, వడ్డెర కులానికి కాంట్రాక్టు పనులలో 50 లక్షల వరకు ఈ ఎండి లేకుండా జీవో రిలీజ్ చేయాలని,ప్రభుత్వ శాఖలలో క్లాస్ వన్ 1 రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఎటువంటి సాల్వేన్సీ లేకుండా జీవో రిలీజ్ చేయాలని ,తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి ఆయిల్ మల్లు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం లో నడుచుకోవాలని ఆయన అన్నారు.

# బీజేపీలోకి నల్ల మనోహర్ రెడ్డి

పెద్దపెల్లి బహిరంగ సభలో కాషాయం కండువా కప్పుకున్న నేత



**పెద్దపెల్లి, ఆగస్టు 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నల్ల మనోహర్ రెడ్డి మంగళవారం పెద్దపెల్లిలో జరిగిన బీజేపీ బహిరంగ సభలో అధికారికంగా బీజేపీలో చేరారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు సమక్షంలో కాషాయం కండువా కప్పుకుని పార్టీలోకి ప్రవేశించారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున పెద్దపెల్లి ఎమ్మెల్యే టికెట్ ఆశించిన ఆయన, ఆశించిన స్థానం దక్కకపోవడంతో రాజకీయంగా కొంత వెనుకబడ్డారు. అయినప్పటికీ నల్ల ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ విశేష ప్రజాదరణ పొందారు.అటువంటి ప్రజాసేవా దృక్పథం కలిగిన నేత బీజేపీలోకి చేరుతున్న సందర్భంగా ఎలిగేడు మండలంలోని ఆయన అనుచరులు, సన్నిహితులు కూడా బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మిక తనిఖీ

క్రిటికల్ కేర్, మాతా శిశు కేంద్రంలో సౌకర్యాలపై సమీక్ష



**కరీంనగర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ విభాగం మరియు మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలను ఆమె సమీక్షించారు.క్రిటికల్ కేర్ విభాగంలో ఐసియు, వార్డులు, ఆపరేషన్ థియేటర్ తదితర బ్లాక్‌లను పరిశీలించిన కలెక్టర్, విభాగం నిర్వహణకు అవసరమైన ఆక్సిజన్ లైన్‌ను తక్షణమే సమకూర్చుకోవాలని సూచించారు. అలాగే అవసరమైన ఇతర సదుపాయాలను కల్పిస్తూ, సేవలను మరింత విస్తృతం చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్యులు, సిబ్బందిని సమర్థవంతంగా సర్దుబాటు చేయాలని సూచించారు. అనంతరం మాతా శిశు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఓపి విభాగం, స్కానింగ్ గదిని పరిశీలించారు. గర్భిణీలతో ప్రత్యక్షంగా మాట్లాడి, అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీకి టీఫా పరీక్ష తప్పనిసరి అని, ఈ సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని వారికి తెలియజేశారు.ఓపి విభాగంలో ఉక్కపోత కారణంగా గర్భిణీలు, చిన్నపిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వెంటనే ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, సరైన వెంటిలేషన్ ఉండేలా చూడాలని కలెక్టర్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో షెడ్ నిర్మాణ పనులు చేపట్టాలని, చెప్పులు విడిచేందుకు ప్రత్యేక ర్యాక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ నవీనా పాల్గొన్నారు.

# వనపర్తి విద్యార్థికి అరుదైన గౌరవం

గవర్నర్ చేతులమీదుగా 6 బంగారు పతకాలు



**వనపర్తి, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ కాన్వొకేషన్‌లో వనపర్తి విద్యార్థిని జి. భార్గవి చారి 6 బంగారు పతకాలు అందుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.యూనివర్సిటీ స్థాయిలో ఓవరాల్ క్యాటగిరిలో 4, ఫామ్ మిషనరీ, ఫుడ్ ప్రాసెసింగ్ విభాగాల్లో 2 పతకాలు గెలుచుకుంది. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా పతకాలు అందుకున్న ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. వ్యవసాయం దేశానికి గుండె అని పేర్కొన్న గవర్నర్, డిజిటల్ వ్యవసాయం, ఏఐ, రోబోటిక్స్ వంటి సాంకేతికతలతో రైతులకు తోడ్పాటు అందించాలని సూచించారు.ఈ కాన్వొకేషన్‌లో ఐసిఆర్ఏ డీజీ డా. మంగిలాల్ జాట్, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలకు స్పందించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**టీ నర్సాపురం. ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పందించారు. తనపై అసత్య ప్రచారాలు చేసినప్పటికీ నియోజకవర్గ ప్రజలకు తనేంటో తెలుసు అన్నారు. 20 సంవత్సరాలు ఆయన చేయలేని పనులు చేసి చూపించడం జరిగిందని,ఇప్పటికైనా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు అన్నారు.

# 'నీలగిరి ఎక్స్‌ప్రెస్' ప్రభావంతో చర్యలు

## నాగర్‌కర్నూల్ మైనార్టీ గురుకులలో సస్పెన్షన్

**నాగర్‌కర్నూల్, ఆగస్టు 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
'నీలగిరి ఎక్స్‌ప్రెస్' పత్రికలో వెలువడిన ప్రత్యేక కథనం ప్రభావంతో, నాగర్‌కర్నూల్ మైనార్టీ గురుకుల పాఠశాలలో కీలక చర్యలు చేపట్టారు అధికారులు. పాఠశాలలో జరుగుతున్న అక్రమాలు, నిర్వాహక లోపాలపై పత్రికలో వచ్చిన వివరాలు అధికారులను చలించాయి.ఈ నేపథ్యంలో, పాఠశాల ప్రిన్సిపల్ సుంకన్నను సస్పెండ్ చేస్తూ, డిప్యూటీ వార్డెన్, కంప్యూటర్ ఆపరేటర్లను విధుల నుంచి పూర్తిగా తొలగిస్తూ రాష్ట్ర మైనార్టీ గురుకుల పాఠశాలల కార్యదర్శి షఫీ ఉల్లా ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. పాఠశాలలో విద్యార్థుల సంక్షేమాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవడం అవసరమైందని ఆయన పేర్కొన్నారు.







# బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు

పరిశుభ్రత లోపంపై అధికారుల అసంతృప్తి



**నాగర్‌కర్నూలు, ఆగస్టు 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రమాకాంత్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి శ్రీమతి నసీం సుల్తానా, జిల్లా విద్యాధికారి శ్రీ ఏ. రమేష్ కుమార్, బీసీ వెల్ఫేర్ డిస్టిక్ కోఆర్డినేటర్ శ్రీమతి ప్రశాంతి కలిసి ఆగస్టు 5న నాగర్‌కర్నూలు పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల (బాలికలు)ను ఆకస్మికంగా సందర్శించారు.వంటశాల పరిశీలన సందర్భంగా అక్కడ వండిన ఆహార పదార్థాలను రుచి చూశారు. వంటగది మరియు పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండటం, ఈగలు, దోమలు కనిపించడం వల్ల డిప్యూటీ వార్డెన్‌కు అక్కడికక్కడే నోటీసు జారీ చేశారు. అనంతరం పిల్లలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి అందుతున్న భోజనం గురించి వివరాలు తెలుసుకున్నారు.ప్రిన్సిపల్‌తో మాట్లాడిన అధికారులు, ప్రభుత్వం అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నా, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశుభ్రత పాటిస్తూ, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.తదుపరి బిజినాపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ పాఠశాల/కాలేజ్‌ను ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ వంటగదిని, వండిన ఆహార పదార్థాలను, పరిసరాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అంతేకాక, బిజినాపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌ను కూడా ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. పాఠశాల అంతా కలియతిరిగి, పిల్లలతో మాట్లాడారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలంటూ ఆదేశించారు.

# మారుతి నగర్‌లో మంగళ గౌరీ వ్రతాలు

రెండు వందల మంది మహిళల పాల్గొనడం, 450 మందికి అన్నప్రసాదం



**కరీంనగర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మారుతి నగర్ ఆర్యవైశ్య బి.ఏ. సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మంగళ గౌరీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెండు వందలమంది మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో వ్రతం చేసుకున్నారు. అనంతరం 450 మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు.సంఘం అధ్యక్షుడు యాంసాని అశోక్, జనరల్ సెక్రటరీ ఎలుగూరి మధు, ట్రెజరర్ మోటూరి ఆంజనేయులు, రేణిగుంట ప్రవీణ్, నాళ్ళ నవీన్, మేడిశెట్టి మనోహర్, బండ కేదారినాథ్, యాంసాని రవీందర్ తదితర కార్యవర్గ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

ఫీవర్ సర్వే, డ్రైడేపై ప్రత్యేక దృష్టి



**కరీంనగర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పిఓ ఎంసిహెచ్ డాక్టర్ సన జవేరియా తో కలిసి మంగళవారం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాజరు పట్టిక, అధిక రక్తపోటు, డయాబెటిస్ రోగుల రికార్డులు, మందుల పంపిణీ వివరాలను పరిశీలించారు. ప్రభుత్వ ఉచిత మందుల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు.లేబరేటరీ, ఫార్మసీ స్టోర్‌లను పరిశీలించి, సీజనల్ వ్యాధులకు అనుగుణంగా మందుల నిల్వలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. యాక్షన్ ప్లాన్ ప్రకారం ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి, జ్వర పీడితులకు చికిత్స అందించాలని సూచించారు."దోమలను పుట్టనివ్వద్దు - కుట్టనివ్వద్దు" అనే ధ్యేయంతో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.ఈ తనిఖీలో డాక్టర్ ఇమ్రాన్, సూపర్వైజర్ బేగ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ గుర్తింపు హాజరు శాతం పెంచాలి: కలెక్టర్ పమేలా




**కరీంనగర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం కలెక్టరేట్‌లో కేజీబీవీ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లు, ఎంఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ గుర్తింపు హాజరు నమోదు శాతం పెంచాలని, విద్యార్థుల హాజరు 85 శాతానికి తగ్గకుండా ఉండాలని ఆదేశించారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లలను రోజూ బడికి పంపేలా చూడాలని సూచించారు.పాఠశాలల్లో గదులు, సౌకర్యాలు వినియోగంలో లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టల్లో ఖాళీ సీట్లు భర్తీ చేయాలని, హరిత విద్యాలయ రిజిస్ట్రేషన్లలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. కామన్ డైట్ మెనూలో కారం, నూనె మసాలా మోతాదు మించకుండా వాడాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతను ఎంఈఓలు పరిశీలించాలని ఆదేశించారు. గదులను రీడింగ్, డైనింగ్, లైబ్రరీ అవసరాలకు వినియోగించాలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు, బాలికల అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ వికాసానికి బిజెపి కృషి అపారము

**తిమ్మాపూర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గ్రామాభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, మోడీ ప్రభుత్వం గ్రామాల ముఖచిత్రాన్ని మార్చిందని బిజెపి నేతలు నరహరి లక్ష్మారెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర పేర్కొన్నారు. కొత్తపల్లి, రేణిగుంట గ్రామాల్లో "హర్ ఘర్ బిజెపి" కార్యక్రమంలో పాల్గొన్న వారు, కరపత్రాలు ఆవిష్కరించి ఇంటింటికి పంపిణీ చేశారు.గ్రామీణ రహదారులు, మంచినీటి సరఫరా, మరుగుదొడ్లు, ఉజ్వల యోజన, ఉచిత బియ్యం, ఎరువుల సబ్సిడీలు, గిట్టుబాటు ధర వంటి పథకాలతో మోడీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. యువత భవిత కోసం బిజెపి బాటలు వేసిందని తెలిపారు.కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేస్తూ, నెరవేర్చని హామీలు, అవినీతి, అసమర్థత వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా, మండల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ఇంటింటి మహాసంపర్క్ కార్యక్రమం



**వనపర్తి ఆగష్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దగూడెం గ్రామంలో బీజేపీ మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన, మండల కోశాధికారి కొ్ట్ర రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, పక్కా ఇళ్లు, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ముద్రా రుణాలు, స్వచ్ఛ భారత్ వంటి పథకాలతో గ్రామాల అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రైతు, మత్స్య, పాడి పరిశ్రమలకు మద్దతుగా సింగిల్ విండో వ్యవస్థల ద్వారా రుణాల శాతం పెరిగిందని తెలిపారు. కాంగ్రెస్–బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచూపుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు జరగక కేంద్ర నిధులు నిలిచిపోయాయని, ప్రజలు బీజేపీకి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.కార్యక్రమంలో బండారు కుమారస్వామి, నాగరాజు, కేశవులు, బాలకృష్ణ, కార్తీక్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**హుజురాబాద్,ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వీణవంక మండలం చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు నమోదు పరిశీలించారు. బరువు తక్కువ ఉన్న పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అదనపు రేషన్ ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఎవరైనా అతిగా బరువు తక్కువగా ఉంటే వారిని గుర్తించి కరీంనగర్ ఎన్ఆర్సి కేంద్రానికి రిఫర్ చేయాలని తెలిపారు. అంగన్వాడీలో ఇచ్చే డైట్ మెనూ అందరికీ కనబడే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ మందుల నిల్వలను, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఓపి, ఐపి రిజిస్ట్రేషన్ లను పరిశీలించారు. అక్కడ ఉన్న రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే మెడికల్ క్యాంపులు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

# వల్లపట్ల దయానంద్ కు దేశభక్తి జన్ అవార్డు...

-హాజరైన వి.హనుమంతరావు, మధుసూదనా చారి ....



**హైదరాబాద్, ఆగస్టు 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రముఖ సంఘ సేవకులు వల్లపట్ల దయానందుకు దేశభక్తి జన్ పురస్కారాన్ని అందుకున్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో దేశభక్తి జన్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వల్లపట్ల దయానంద్ కు దేశభక్తి జన్ అవార్డు ను అందజేశారు. మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, మాజీ స్పీకర్ మరియు ఎమ్మెల్సీ మధుసూదన చారి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఫౌండేషన్ సలహాదారు ఉప్పు సత్యనారాయణ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు మీనగా గోపి బోయ, సిఈఓ పరమేశ్వరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ సంఘ సేవకులు కాసెట్టి కుమార్, బీసీ రాజ్యాధికారం సమితి అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ బుజ్జ కృష్ణ, ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, తదితరులు పాల్గొన్నారు.



శ్రావణమాసం పురస్కరించుకొని కరీంనగర్ లోని గణేష్ నగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామికి అలంకరణ

## జర్నలిస్ట్ డిమాండ్ డే సందర్భంగా మాచర్లలో ర్యాలీ,నిరసన కార్యక్రమం

**మాచర్ల.ఆగష్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు పిలుపు మేరకు మాచర్ల నియోజకవర్గంలో జర్నలిస్టు నాయకులు జర్నలిస్ట్ డిమాండ్ డే జయప్రదంగా ర్యాలీ,నిరసన కార్యక్రమం నిర్వహించి, డిప్యూటీ తహశీల్దార్ బత్తుల వాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మురళి, ఐజేయూ సభ్యుడు గాడిపర్తి శ్రీను, మరియు జిల్లా నేతలు మాట్లాడుతూ,జర్నలిస్టుల భద్రత, ఆరోగ్య సదుపాయాలు ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలని,నూతన అక్రిడిటేషన్ లు ఇవ్వాలని,హెల్త్ కార్డులు తక్షణమే రిన్యూ చేయాలని, గతంలో అమలైన ప్రమాద పాలసీని తిరిగి అమలు చేయాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

- లక్ష్యం

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

మిషన్

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

# పదివేల హెచ్ఎం పోస్టులు ఎస్జీటీలతో భర్తీ చేయాలి

తపస్ సభ్యత్వ అభియాన్‌లో తిరుపతిరావు డిమాండ్




**కరీంనగర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సభ్యత్వ అభియాన్‌లో భాగంగా కరీంనగర్ మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు మాట్లాడుతూ, శాసనసభలో ప్రభుత్వం హామీ ఇచ్చిన పదివేల పిఎస్ హెచ్ఎం పోస్టులను ఈ పదోన్నతుల షెడ్యూల్లోనే ఎస్జీటీలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.జీరో నమోదు ఉన్న గెజిటెడ్ హెచ్ఎం పోస్టులను అవసరమున్న పాఠశాలలకు షిఫ్ట్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీతాలు నెల మొదట చెల్లించాలని సూచించారు.కేజీబీవీ సిబ్బందికి సమ్మె కాలానికి వేతనాలు, మినిమం టైమ్ స్కేల్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తపస్ సభ్యత్వం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అయిలవేణి శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాసరాజు, మండల అధ్యక్షుడు బుర్ర నాగరాజు, సిహెచ్ వెంకటేశ్వర్లు, మదన్ కుమార్, ప్రభాకర్, గోపాలచారి, విజయ్ కుమార్, శశికళ, పద్మజ, మమత, విజయశ్రీ, శోభారాణి, అనిత, సౌజన్య, పద్మశ్రీ, విజయలక్ష్మి, హరిత, సఫియా, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి లో చేరిన ఓసిపి 5 ఉద్యోగులు




**గోదావరిఖని, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని ఓసిపి 5లో పని చేస్తున్న ఉద్యోగులు జే.రవిందర్, ఎస్.తిరుపతి ఈరోజు ఏఐటియుసి యూనియన్‌లో చేరారు. గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేసి సాధించిన చరిత్ర ఏఐటియుసికి ఉందని, కార్మిక వర్గ శ్రేయస్సు కోసం నిబద్ధతతో పనిచేస్తున్న యూనియన్‌లో కొత్త సభ్యుల చేరిక హర్షణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఉపాధ్యక్షులు మాదన మహేష్, నాయకులు ఎస్.వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, గుర్రం ప్రభుదాస్, ఎడవెల్లి రాజిరెడ్డి, సిద్దమల్ల రాజు, ఎం.చక్రపాణి, నాయిని శంకర్, కారంపూరి వెంకన్న, రెడ్డి వెంకట స్వామి, సోషల్ మీడియా ఇంచార్జీ చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు మోడీ గిఫ్ట్

220 మందికి సైకిళ్ల పంపిణీ



**గంగాధర, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రకటించిన "మోడీ గిఫ్ట్" కార్యక్రమంలో భాగంగా, గంగాధర మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు.మొత్తంగా 220 మంది విద్యార్థులకు ఈ సదుపాయం లభించగా, గంగాధర జెడ్పిహెచ్ఎస్‌లో 40 మంది విద్యార్థులకు ప్రత్యేకంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ ప్రభాకర్ రావు, ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, జిల్లా కోశాధికారి వైద రామానుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, బీజేపీ నాయకులు దూలం కళ్యాణ్, కోలా అశోక్, సదాల భాస్కర్, గాలిపెల్లి శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, మూత నర్సింహారెడ్డి, రేండ్ల శ్రీనివాస్, వినుకొండ నరసింహారెడ్డి, సుద్దాల రవీందర్ రెడ్డి, పెంచాల రాములు, ఆకుల మనోహర్, విజయేందర్ రెడ్డి, జాతర కొండ మహేష్, దెయ్యాల ప్రణయ్, తుమ్ కరుణాకర్, దేశెట్టి శ్రీనివాస్, పృద్వి గౌడ్, పెరుక మహేష్, కట్ల శ్రీనివాస్, గరిగంటి సుమన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# జగిత్యాలలో రోబోటిక్స్ పై మహిళా విద్యార్థులకు శిక్షణ




**జగిత్యాల, ఆగస్టు 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రభుత్వ మహిళ డిగ్రీ (అటానమస్) కళాశాల, జగిత్యాలలో రోబోటిక్స్ పై ఒక రోజు కార్యశాల విజయవంతంగా నిర్వహించారు. భౌతిక శాస్త్ర, కంప్యూటర్ సైన్స్ విభాగాలు ం సోహం అకాడెమీ, హైదరాబాద్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.సీనియర్ విద్యార్థుల నేతృత్వంలో 74 మంది విద్యార్థులకు ఆర్డినో బోర్డు ఆధారంగా 21 రకాల రోబోటిక్ ప్రయోగాలపై అనుభవాత్మక శిక్షణ అందించారు. బ్లింకింగ్ ఎల్ఈడి, స్మార్ట్ హోమ్ ఆటోమేషన్, డ్రోన్ కంట్రోల్, అల్ట్రాసోనిక్ సెన్సార్ వంటి ప్రయోగాలు ఆకట్టుకున్నాయి.కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రామకృష్ణ మాట్లాడుతూ, "ప్రాక్టికల్ శిక్షణ విద్యార్థుల విశ్లేషణ సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమ రూపకల్పన చేసిన శ్రీ కె. రామచంద్రం, శ్రీ సత్యంలను అభినందించారు.శిక్షణ పొందిన విద్యార్థులు ఆగస్టు 6న 10 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోబోటిక్స్ బోధించనున్నారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగులకు పి ఆర్ సి ను వెంటనే ప్రకటించాలి...

-పెండింగ్ బిల్లులను చెల్లించాలి ...
-యు.ఎస్.పి.సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సిహెచ్ అనిల్ కుమార్...




**కామారెడ్డి,ఆగస్టు 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ యూఎస్పిసి జిల్లాస్థాయి ధర్నా లో పాల్గొన్న అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వము విద్యారంగా పరిరక్షణ ద్యేయంగా ప్రభుత్వం పని చేయక పోవడం, ప్రభుత్వాలు మారిన విద్యా, ఉపాధ్యాయుల పరిస్థితులు మరకపోవడం బాధాకరమని ధర్నా కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న రాష్ట్ర యు ఎస్ పి సి రాష్ట్ర కమిటీ స్టీరింగ్ కమిటీ సభ్యులు, టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ అన్నారు. ధర్నా శిబిరాన్ని ప్రారంభిస్తూ ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యారంగం పట్ల ఉపాధ్యాయుల పట్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేయకపోవడం పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక వైఖరిని ఖండిస్తున్నామని అనిల్ కుమార్ అన్నారు. 2023 నాటికి పిఆర్సి గడువు ప్రకటించి రెండు సంవత్సరాలు అవుతున్న, ప్రభుత్వం పిఆర్సి అమలుకు ముందుకు రాకపోవడం బాధ్యతరాహిత్యం అని అన్నారు.ఉద్యోగ విరమణ చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించకపోవడం బాధాకరమని అన్నారు. కేవల్ పదోన్నతులలో సీనియార్టీ పద్ధతిలో ఉపాధ్యాయులను 40 శాతం కోటాను పునరుద్ధరించాలని, ఇవి వ్యక్తిగత డిమాండ్లు కావని విద్యారంగా సమస్య లేనని వారు అన్నారు. ఈ ధర్నా లో యు.ఎస్.పి.సి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లింగం, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డిఈవిఎల్ ఎ, ఎస్ సి ఎస్టియు, ఎస్జిహెచ్ఎ అధ్యక్షులు నరేందర్, తెలంగాణ అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గంగారాం, బహుజన సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ క్యాతం సిద్దరములు, సిపిఎం జిల్లా నాయకులు చంద్ర షేకర్, వెంకట్ గౌడ్, ఎస్ ఎఫ్ ఐ అరుణ్, బివిఎం రాష్ట్ర నాయకులు విట్టల్, బిడిఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆజాద్, పెన్షనర్స్ అసోసియేషన్ తదితర సంఘాల పార్టీలు పాల్గొన్నారు సాయిలు, ప్రభాకర్ లక్ష్మి వాసు, వెంకట్ రెడ్డి, నారాయణ విజయరామరాజు రిటైర్డ్ హెచ్ఎం శ్రీనివాస్ రాజలింగం, ఎన్.నారాయణ, బాలయ్య, నాంపల్లి, మీనా భూషణ్ వినోద్ లక్ష్మయ్య, సరోజిని, గఫూర్ బాబురావు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 60 శాతం ఉన్న బీసీలకు తీరని అన్యాయం...

-రాజ్యసభ సభ్యులు వద్దిరాజు ఆవేదన...




**హైదరాబాద్, ఆగస్టు 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):** దేశ జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏండ్లు సమీపిస్తున్నా రాజ్యాధికారంలో బీసీలకు సరైన వాటా లభించకపోవడం, చాలా కులాల వాళ్లు చట్టసభల్లో కాలు కూడా పెట్టకపోవడం బాధాకరమన్నారు. బీసీలపై ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా వివక్ష కొనసాగుతుండడం విచారకరమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా , ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని,ప్రతి వార్షిక బడ్జెట్ లో 20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ ఆర్భాటంగా ప్రకటించి అధికారంలోకి వచ్చాక మాయమాటలతో కాలం వెళ్లదీస్తున్నదని కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు.కామారెడ్డి డిక్లరేషన్ లో, ఎన్నికల మేనిఫెస్టోలో,ప్రచార సభల్లో చేసిన వాగ్దానం మేరకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరాల్సిందేనని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్రానికి పంపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుందామని చూస్తున్నదని, కేంద్రంలోని బీజేపీ పాలకులు ఇది తెలంగాణకు సంబంధించిన అంశంగా చూస్తూ ఏ మాత్రం స్పందించడం లేదన్నారు.ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్,అన్ని వర్గాల ప్రజలు వత్తిడి పెంచడంతో తెలంగాణ పాలకులు, కాంగ్రెస్ నాయకత్వం దేశ రాజధాని ఢిల్లీ చేరుకుని హడాహుడి చేస్తున్నదని, ధర్నాలు, ప్రెస్ మీట్స్ వల్ల ప్రయోజనం ఉండదన్నారు.ప్రధాని నరేంద్రమోడీని ఒప్పించేందుకు సోనియా, రాహుల్ గాంధీల నేతృత్వంలో అఖిలపక్షాన్ని తీసుకెళ్లడమే ఉత్తమ మార్గమని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు.ప్రధాని మోడీ కూడా ఓబీసీకి చెందిన వారేనని,ఆయనపై మరింత వత్తిడి పెంచి ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టించేందుకు ఇదే సరైన సమయమన్నారు.కాంగ్రెస్,దాని నేతృత్వంలోని ఇండియా కూటమికి లోకసభ, రాజ్యసభ ల్లో 300 మందికిపైగా సభ్యులున్నారని,బీసీ బిల్లుకు సునాయాసంగా ఆమోదం లభిస్తుందని, ఇందుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ రవిచంద్ర వివరించారు.బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ మార్గదర్శనంలో బీసీలం
రాజకీయ అస్తిత్వ, ఆత్మగౌరవ పోరాటం చేస్తున్నామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో, చట్టసభల్లో రిజర్వేషన్స్ సాధించే వరకు పోరాడుతూనే ఉంటామని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# చెరువుల పునర్నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కీలకం

-మునుగోడులో మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు, ఆగస్టు 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నీరు సకల జీవులకూ ఆధారం. మనిషి జీవన విధానం చెరువుల చుట్టూ అల్లుకుని ఉందని మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం మునుగోడు మండలంలోని సోలిపురంలో మార్నింగ్ వాక్ చేస్తూ స్థానిక సమస్యలను పరిశీలించారు. వర్షపు నీటి ఆధారంగా వ్యవసాయం సాగించే రైతులకు చెరువుల అభివృద్ధి అత్యవసరమని పేర్కొన్నారు.గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరిట వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా, కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా పైపైనే పనులు చేసి ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. గ్రౌండ్ లెవెల్‌లో మిషన్ కాకతీయ పనులు సఫలమవలేదని, ప్రతి చినుకును ఒడిసి పట్టుకొని చెరువులు నిండేలా చేసుకుంటే మూడు నాలుగు సంవత్సరాల పాటు వ్యవసాయం సాగించవచ్చని తెలిపారు. చెరువులు నిండుగా ఉండటం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని వివరించారు.కబ్జాకు గురైన సోలిపురం చెరువును పరిశీలించిన ఆయన, చెరువు భూములను సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా చెరువుల పునర్నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. చెరువులను అభివృద్ధి చేసుకునే బాధ్యత గ్రామస్తులకే అప్పగిస్తామని, పూడిక మట్టి తీయడం, కట్టలను పటిష్టం చేయడం, అలుగుల మరమ్మత్తులు చేయడం వల్ల వ్యవసాయానికి దన్నుగా ఉంటుందని తెలిపారు. పూడిక మట్టిని రైతులు తమ పొలాల్లో వినియోగించుకునేలా అనుమతులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. గ్రామస్థులు తీసుకువచ్చిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అన్నింటిని విడతల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సోలిపురం వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జిని పరిశీలించిన ఆయన, గ్రామాల్లోని చిన్నచిన్న సమస్యలకు ప్రతిసారి పోలీస్ స్టేషన్లకు వెళ్లకుండా, గ్రామ పెద్దలందరూ కూర్చొని మాట్లాడి సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రతి చిన్న విషయానికి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగడం వల్ల సమయం వృథా అవుతుందని పేర్కొన్నారు. చెరువుల పునర్నిర్మాణ యజ్ఞంలో గ్రామస్తులు కలిసికట్టుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో మునుగోడు మండల నాయకులతో పాటు చండూరు ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఇన్‌చార్జి తహసిల్దార్ నరేష్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో విజయభాస్కర్, పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి, సర్వేయర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

- తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, మొహమ్మద్ షానూర్



**యాదాద్రి,ఆగష్టు 05 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద జర్నలిస్టులకు ఇండ్లు నిర్మించి ఇచ్చి వారిని ఆదుకోవాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ బాబా అన్నారు. మంగళవారం టి జేయు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నిస్వార్ధంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ఇప్పటివరకు జర్నలిస్టులకు సొంత ఇల్లు లేక అద్దె గృహాల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారని ఈ ప్రజా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు కట్టించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిన్న బత్తిని మత్యాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి రెహమాన్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సిరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారులపై గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి చర్చ



**న్యూఢిల్లీ, ఆగస్టు 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జాతీయ రహదారులపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశమయ్యారు. హైదరాబాద్-విజయవాడ ఎన్.హెచ్-65 రహదారిని 6 వరుసలుగా విస్తరించడంతో పాటు, సర్వీస్ రోడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో ఇద్దరు డీఎస్పీలు మృతి చెందిన ఘటనను ప్రస్తావిస్తూ, ప్రమాదాలపై తన ఆవేదనను గడ్కరీతో పంచుకున్నారు.ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి భూసేకరణ పూర్తయిందని, 6 వరుసలుగా నిర్మించేందుకు ఎస్టిమేషన్లు సవరిస్తున్నామని మంత్రి వివరించారు. ఉత్తర, దక్షిణ భాగాలను ఒకేసారి ప్రారంభించాలని కోరారు. గడ్కరీ సానుకూలంగా స్పందిస్తూ, అలైన్‌మెంట్ పంపితే ముందే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఎల్బీనగర్ -మల్కాపూర్ మార్గాన్ని డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌గా నిర్మించాలని, హైదరాబాద్%-శ్రీశైలం మార్గంలో టైగర్ రిజర్వ్ ప్రాంతాన్ని ఎలివేటెడ్ కారిడార్‌గా గుర్తించాలని కోరారు. మన్నెగూడ రహదారి విషయంలో ఎన్జీటీ అంశాన్ని త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.సేతు బంధన్, సిఆర్ఐఎఫ్ నిధుల నుంచి మంజూరీల కోసం ప్రపోజల్స్ పంపించాలని గడ్కరీ సూచించారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేష్ షట్కర్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, వంశీకృష్ణ, ప్రభుత్వ ప్రత్యేక అధికారి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంకులో అవకతవకల పై గడ్డం విలాస్ రెడ్డి తీవ్ర విమర్శ



**కరీంనగర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్థానిక అర్బన్ బ్యాంకులో జరిగిన విలేకరుల సమావేశంలో పి.ఐ.సి. చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ, 2007%-2017 మధ్య పాలకవర్గం అనేక అవకతవకలకు పాల్పడిందని ఆరోపించారు. కళాభారతిలో 300 మంది సామర్థ్యం ఉన్నప్పటికీ 1780 మంది హాజరైనట్టు తప్పుడు రికార్డు సృష్టించారని విమర్శించారు.నోటీసుల పంపకంలో తప్పుడు అడ్రసులు, నకిలీ బంగారం కేసులో సివోపై మాత్రమే చర్యలు తీసుకోవడం వల్ల బ్యాంకుకు 32 లక్షల నష్టం వాటిల్లిందని తెలిపారు. సభ్యత్వ మార్పుల్లో అక్రమాలు, అకౌంట్ లేకుండానే 15,000 మందికి సభ్యత్వం ఇవ్వడం, ఒకే ఇంట్లో 125 ఓట్లు చేర్చడం వంటి అంశాలను ప్రస్తావించారు.రాజకీయంగా పార్టీల మార్పులు చేసిన వ్యక్తి ఎప్పటికీ బ్యాంక్ డైరెక్టర్‌గా కొనసాగడం అన్యాయమని విమర్శించారు. "బ్యాంకు నీ అబ్బ సొత్తు కాదు" అంటూ తీవ్రంగా మండిపడ్డారు. ఈ అంశాలపై చర్చకు తాను సిద్ధమని, వేదిక ఎక్కడైనా హాజరయ్యేందుకు సిద్ధమని ప్రకటించారు.విలేకరుల సమావేశంలో ముదుపు మోహన్, ముక్క భాస్కర్, విద్యాసాగర్, మార్కరాజు, మంగి రవి, నాగుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఐక్యతకు గోవాలో మహాసభ

-విజయవంతం చేయాలని కోరిన నారోజు కుమారస్వామి



**యాచారం, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** "పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళు తప్ప" అన్న సూక్తిని బీసీలు ఇప్పుడు గుర్తించాల్సిన సమయం వచ్చిందని శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారోజు కుమారస్వామి చారి అన్నారు. యాచారం మండలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బీసీ కులాల లెక్కలు తేల్చేందుకు కులగణన అవసరమని, గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీసీల హక్కుల కోసం ఉద్యమం కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ నెల 7న గోవాలోని శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం, గోవా యూనివర్సిటీ సమీపంలో జాతీయ ఓబీసీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరగనున్నదని తెలిపారు. ఈ మహాసభకు జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ జేఏసీ చైర్మన్ కుందారం గణేశ్ చారి, వివిధ రాష్ట్రాల బీసీ సంఘాల నాయకులు, అన్ని పార్టీలకు చెందిన బీసీ నేతలు హాజరుకానున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీలు పెద్ద ఎత్తున ఈ సభకు హాజరై, బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని నారోజు కుమారస్వామి చారి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తామని చెప్పి బీసీలను మోసం చేస్తోందని, టీఆర్ఎస్ ప్రభుత్వం కపట ప్రేమను ప్రదర్శిస్తోందని విమర్శించారు. రాజకీయ దుశ్చర్యలను ఎదుర్కొని, బీసీలు సంఘటితంగా పోరాడి తమ వాటాను సాధించుకోవాలని సూచించారు.ఈ మహాసభ ద్వారా బీసీ కులాల లక్ష్యాలను సాధించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాలు, నాయకులు కలిసికట్టుగా ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో స్థానిక విశ్వబ్రాహ్మణులు, ఓబీసీ నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరానికి తాగునీటి సమస్య లేకుండా చేశాము.

**-కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి,యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం.!**
**-రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.!**



**మహేశ్వరం,ఆగస్టు 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో...పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు సగటున రూ. 1,200 విలువైన ఉచిత బియ్యాన్ని అందిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మల్లాపూర్‌లోని వైఏఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,పేదల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వం పాలన సాగుతోందని,అందులో భాగంగా అర్హులైన పేదలకు రేషన్ కార్డులు జారీ చేయాలనే లక్ష్యంతో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని,రాష్ట్రంలో నెలకు రూ.61 కోట్ల 15 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ,పేదలకు అందించాలనే ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.జిల్లాలో 12 వేల కొత్త రేషన్ కార్డుల జారీతో సగటున 50 వేల మందికి సన్నరకం బియ్యం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.గతంలో మా ప్రభుత్వం కృష్ణా నీటిని తీసుకొచ్చి హైదరాబాద్ నగరానికి తాగునీటి సమస్య లేకుండా చేసిందని,ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు.ఈ ప్రాంతానికి కొత్త పరిశ్రమలను తీసుకువస్తున్నామని,యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 65 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు రేషన్ కార్డులు అందించడం నిరంతర ప్రక్రియ అని,ఇంకా అర్హులైన వారిని కూడా త్వరలో గుర్తించి కార్డులు ఇస్తామని,వడ్డీ లేని రుణాల పథకంతో మహిళలకు కోట్ల రూపాయలు కేటాయించి,వారికి వ్యాపార నైపుణ్యాలలో శిక్షణ అందించి ఇందిర మహిళా శక్తి ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు.అనంతరం నియోజకవర్గంలోని మహేశ్వరం,బాలాపూర్ మండలాల వారికి మంత్రి రేషన్ కార్డులు పంపిణీ చేసి,లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి,స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,తుఫిడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య,కందుకూరు ఆర్డీవో రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ వద్ద ధర్నా




**కరీంనగర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఈరోజు భారీ ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమానికి పోరాట కమిటీ కన్వీనర్ రాజిరెడ్డి నేతృత్వం వహించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, టీజీఈజెఏసీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు తదితరులు సంఘీభావం ప్రకటించారు. మార్చి నుంచి జూన్ వరకు జరిగిన దశలవారీ ఉద్యమానికి ప్రభుత్వం స్పందించినప్పటికీ, హామీల అమలులో జాప్యం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు 15 తర్వాత మరింత ఉధృతంగా ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర జేఏసీ ప్రకటించింది. జీపీఎఫ్ పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే అందించాలని, ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు.ఈ ధర్నాలో రఘు, శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రామ్మోహన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. టీఎన్జీవోస్, 4వ తరగతి ఉద్యోగుల సంఘం, సహకార శాఖ, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ సంఘాల నాయకులు కూడా పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు.

## కీర్తి రత్న అవార్డు గ్రహీతకు లయన్స్ క్లబ్ ఘన సన్మానం



**కరీంనగర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సామాజిక సేవలో విశేషంగా సేవలందించిన మానువాడ శంకర్‌కు మెగా హెల్పింగ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు "కీర్తి రత్న పురస్కారం" మరియు "ఐకాన్ గోల్డెన్ టాలెంట్ అవార్డు"ను ప్రదానం చేశారు. ఈ పురస్కారాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డెన్ శాతవాహన తరఫున ఘనంగా సన్మానం చేశారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ ననువాల గిరిధర్ రావు మాట్లాడుతూ, సమాజ సమస్యలను గుర్తించి పరిష్కారానికి చొరవ చూపే శంకర్ గారు తమ క్లబ్ సభ్యులుగా ఉండటం గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ పాశం నర్సింహా రెడ్డి, కోశాధికారి డా. కుంబోజు రమేష్, చార్టర్ ప్రెసిడెంట్ అక్కినపల్లి అజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు చిలుపూరి రాములు, మమత వేణు, బండారి గంగాధర్, లయన్ లేడీ మానువాడ వనజ, లయన్ ఆరెపెల్లి సంపత్, గోనె చంద్రారెడ్డి, శ్యామ్ కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## బొమ్మకల్ హత్య మిస్టరీ వీడింది

**-భార్యే ప్రధాన నిందితురాలు**





**కరీంనగర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నగర శివారులోని బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద జులై 29న జరిగిన హత్య కేసు మిస్టరీని కరీంనగర్ రూరల్ పోలీసులు ఛేదించారు. సుభాష్ నగర్‌కు చెందిన ఐలవేణి సంపత్ (45) అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటనపై విచారణ జరిపిన పోలీసులు, వివాహేతర సంబంధమే హత్యకు కారణమని తేల్చారు.మృతుడి భార్య రమాదేవికి కిసాన్ నగర్‌కు చెందిన రాజయ్యతో సంబంధం ఉండగా, సంపత్ తరచూ మద్యం మత్తులో భార్యను వేధించేవాడని పోలీసులు తెలిపారు. దీంతో రమాదేవి, రాజయ్య, శ్రీనివాస్ కలిసి హత్యకు కుట్ర పన్నారు. మద్యం తాగిన సంపత్ చెవిలో గడ్డి మందు పోసి హత్య చేసినట్లు నిందితులు అంగీకరించారు.అరెస్ట్ అయిన నిందితులు – కర్రె రాజయ్య, కీసరి శ్రీనివాస్, ఐలవేణి రమాదేవి. హత్యకు ఉపయోగించిన మోటార్ సైకిళ్లు, సెల్‌ఫోన్లు, మద్యం బాటిళ్లు, గడ్డి మందు డబ్బాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు తాండ్ర నరేష్, లక్ష్మా రెడ్డి బృందాన్ని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

## బీఆర్ఎస్ అవినీతిపై మంత్రి అడ్లూరి ఘాటు విమర్శ



**రామగుండం, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తిలక్ నగర్‌లో మాజీ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కన్నెపల్లి పంప్ హౌజ్ వద్ద బీఆర్ఎస్ నేతలు మళ్లీ పాత డ్రామాలను ఆడే ప్రయత్నం చేస్తున్నారని, పదేళ్ల పాలనలో లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డవారు ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఏర్పడిన లోపాలను దేశస్థాయి నిపుణులు NDSA వెల్లడించారని, నీటి నిల్వలు లేకుండా ప్రాజెక్ట్ పనితీరు ప్రశ్నార్థకంగా మారిందని మంత్రి పేర్కొన్నారు. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేసి బీఆర్ఎస్ అవినీతిని ప్రజల ముందుంచుతామని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో కాళేశ్వరం ద్వారా రైతులకు ఎంత మేర సాగునీరు అందిందో బీఆర్ఎస్ నేతలు చెప్పగలరా? అంటూ సవాల్ విసిరారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అంకితమై పనిచేస్తోందని మంత్రి తెలిపారు. కేవలం తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు రైతు భరోసా పథకంగా పంపిణీ చేయడం, రెండు లక్షల మందికి రుణమాఫీ, మద్దతు ధరతో పాడి ధాన్యం కొనుగోలు, సన్నల కోసం ప్రతి క్వింటాల్‌కు రూ.500 బోనస్ వంటి పథకాలతో రైతులకు మద్దతుగా నిలుస్తున్నామని వివరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, బొమ్మక రాజేష్, సింహాచలం, ధూళికట్ట సతీష్, మంద రమేష్, డేవిడ్, నర్సోజీ, మట్ట శివ, ఓంకార్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీలో ప్రోటోకాల్ వివాదం

**– సభ వేదిక నుంచి వెళ్లిపోయిన సబితా**



**బాలాపూర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్‌లో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రోటోకాల్ వివాదంతో రసాభాసగా మారింది. మల్లాపూర్ వైఏఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు.కానీ వేదికపై కాంగ్రెస్ నేతలు కేఎల్ఆర్, పారిజాత నరసింహారెడ్డి, తీగల అనితారెడ్డి కూర్చోవడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇది ప్రభుత్వ కార్యక్రమమా లేక కాంగ్రెస్ పార్టీ సభా?" అంటూ నినాదాలు చేశారు. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ గులాబీ శ్రేణులు నినాదాలు చేయగా, పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఈ పరిణామాలపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ సభ వేదిక నుంచి నేరుగా వెళ్లిపోయారు.ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, "ప్రజల కోసం చేస్తున్న కార్యక్రమాల్లో రాజకీయ అడ్డంకులు సృష్టించడం సరికాదు. గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. ఇప్పుడు ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చుతోంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇందిరా దేవి, బడంగ్ పేట్ కమిషనర్ సరస్వతి, తుక్కుగూడ కమిషనర్ వాణి రెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### జయనగర్ వరద సమస్యకు పరిష్కారం దిశగా చర్యలు



**ఆల్విన్ కాలనీ, ఆగస్టు 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని జయనగర్ కాలనీలో వరదనీటి సమస్యపై కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్పందించారు. గోవింద్ హోటల్ చౌరస్తా నుండి జయనగర్ వరకు డ్రైనేజీ నీరు పొంగి రహదారిపై ప్రవహిస్తుండటంతో, కాలనీకి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. సమస్యను శాసనసభ్యులు అరేకపూడి గాంధీ, జలమండలి అధికారులకు వివరించగా, వారు సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే డ్రైనేజీ లైన్ మంజూరై ఉండటంతో, త్వరలో నిర్మాణం ప్రారంభించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, బల్దియా, డిజాస్టర్ టీమ్స్ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి యుఎస్పీసి ధర్నా



**కరీంనగర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి యుఎస్పీసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రెండవ దశ ధర్నా కార్యక్రమాలు నిర్వహించాయి. కరీంనగర్ కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శించారు.యుఎస్పీసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు, డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.రాజిరెడ్డి మాట్లాడుతూ, డిఏలు, పెండింగ్ బిల్లులు విడుదల చేసి పిఆర్సీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, విద్యారంగానికి తగిన నిధులు కేటాయించాలని కోరారు.టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.కిషన్ రావు, విద్యా పరిరక్షణ కమిటీ సభ్యులు ఎం.రఘుశంకర్ రెడ్డి, కోల రాజమల్లు తదితరులు మాట్లాడుతూ, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పదోన్నతులు, బదిలీల షెడ్యూల్‌ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జివో 25 లోపాలను సవరించాలని, మోడల్ స్కూల్, కెజిబివి ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు ఇవ్వాలని సూచించారు.ఈ ధర్నాలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు కలిపి 300 మంది పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆగస్టు 24న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తామని యుఎస్పీసి నేతలు హెచ్చరించారు.

## చలో ఢిల్లీకి బయలుదేరిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**యాదాద్రి,ఆగస్టు 05 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఛలో ఢిల్లీ –స్థానిక సంస్థల్లో బీసీల 42 శాతం రిజర్వేషన్ల కొరకు జంతర్ మంతర్ వద్ద జరగబోయే మహా ధర్నాలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి ఢిల్లీకి వెళ్లినట్లు తెలిపారు. ఆయనతోపాటుగా ఢిల్లీకి వెళ్లిన వారిలో భువనగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివానంద్, బండసోమారం మాజీ సర్పంచ్ నానం పద్మ కృష్ణా గౌడ్ ఉన్నారు.

# మూసి వాగులో చిక్కుకున్న నాలుగురు పశుల కాపరులు

- వాగుదాటే సమయం లో వరద ఉధృతి
- 100 కాల్ చేసి సమాచారం
- స్థానిక పోలీసుల సహకారంతో గజ ఈతగాళ్లు తాడు ,రోప్ వేసి బాధితులను సురక్షితంగా బయటకు



**యాదాద్రి,ఆగస్టు 05 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

హైదరాబాద్ లో కురిసిన భారీ వర్షానికి మండలంలోని ప్రొద్దటూరు వర్కట్ పల్లి గ్రామాల మద్యన గల మూసి వాగులో వరద ఉధృతి పెరుగడంతో ప్రొద్దటూరుకు చెందిన పశుల కాపరులు మూసి వాగులో నాలుగురు వ్యక్తులు చిక్కుకున్నారు. చిక్కుకున్న వారిలో పెద్దబోయిన బుచ్చయ్య, పలుసం ప్రశాంత్, గజ్జి శ్రీను, పలుసం చింటూ అను పశుల కాపరులు వీరు సాయంత్రం 5 గంటల సమయంలో పశువులను మేపుకుంటూ అక్కడినుండి ఇంటికి వచ్చే క్రమంలో 6 గంటల నుండి 7 గంటల సమయంలో వరద ఉధృతి పెరిగి వాగుదాటే పరిస్థితి లేక బయాందోళనతో వారు గుండుపై కూర్చొని వారివద్ద ఉన్న ఫోన్ తో 100 కాల్ చేసి సమాచారం ఇవ్వడంతో స్థానిక పోలీసులుఅప్రమత్తమై జిల్లా అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని స్థానిక పోలీసుల సహకారంతో గజ ఈతగాళ్లు తాడు రోప్ వేసి బాధితులను ఒక్కోరిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. బాధితులు సుమారుగా 3 గంటల నుండి 4 గంటల పాటు బిక్కు బిక్కు మంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నీటి మధ్యలో గడిపారు. బాధితులు సురక్షితంగా బయటకు రావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిపి ఆక్షాంష్ యాదవ్, చౌటుప్పల్ ఏ సి పి మధుసూదన్ రెడ్డి, రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు, స్థానిక తహశీల్దార్ దశరథ, ఎస్సై యూగందర్, రెవెన్యూ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్

**- బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టిన సమతా ప్రకాష్**



**బాలాపూర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మహేశ్వరం నియోజకవర్గంలోని మల్లాపూర్ ఒక కన్వెన్షన్ హాల్‌లో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ, పేదలకు రేషన్ కార్డులు అందించడాన్ని బీఆర్ఎస్ నేతలు అడ్డుకునే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. "మంచి పని చేస్తుంటే అడ్డుపడే బీఆర్ఎస్ నేతలు ప్రజల అభివృద్ధికి అడ్డుగోడలా మారుతున్నారు" అని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలను హౌస్ అరెస్టులు చేసిన విషయాన్ని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మర్చిపోయినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్, ఫ్రీ బస్సు వంటి పథకాలు అమలు చేస్తోందని, బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేక అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో "కేఎల్ఆర్ జిందాబాద్ %-% సబితా గోబ్యాక్" నినాదాలతో కాంగ్రెస్ శ్రేణులు హోరెత్తించగా, బీఆర్ఎస్ అనుచరులు వెనుదిరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. "పేద ప్రజలకు అన్యాయం చేయడం తగదు" అంటూ సమతా ప్రకాష్ ఘాటుగా హెచ్చరించారు.

# మోటకొండూరులో విస్తృతంగా వాహనాల తనిఖీ

**ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు**



**యాదాద్రి, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మోటకొండూరు మండల కేంద్రంలో మంగళవారం సీఐ యాదగిరిగుట్ట రూరల్ శంకర్, ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో వాహనాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు తగిన డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించిన అధికారులు, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో జరిగే ఆన్‌లైన్ మోసాలకు బలవద్దని, డబ్బులు పెట్టే ముందు పూర్తిగా పరిశీలించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనదారులు, బాటసారులకు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామని, ప్రజల సహకారం అవసరమని ఎస్సై అశోక్ పేర్కొన్నారు.

# మహిళా సమాఖ్య బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్




**యాదాద్రి,ఆగస్టు 05 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య బిల్డింగ్ నిర్మాణ పనులను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పరిశీలించారు. మంగళవారం రోజు కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా మహిళా సమైక్య బిల్డింగ్ నిర్మాణపు పనులు నెమ్మదిగా జరుగుతుండటంతో పనులను వేగవంతం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. అక్టోబర్ నెల వరకు బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు.

# పేదల అభ్యున్నతే లక్ష్యం

**-రేషన్ కార్డుల పంపిణీలో మంత్రి శ్రీధర్ బాబు**



**బాలాపూర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మహేశ్వరం నియోజకవర్గంలోని మల్లాపూర్ వైఎఆర్ గార్డెన్స్‌లో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి నెలకు సగటున రూ.1,200 విలువైన ఉచిత బియ్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. జిల్లాలో 12 వేల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా సుమారు 50 వేల మందికి సన్నరకం బియ్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకు రూ.61 కోట్ల 15 లక్షలు ఖర్చు చేస్తున్నా, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. గతంలో కృష్ణా నీటిని హైదరాబాద్‌కు తీసుకురావడం, ప్రస్తుతం గోదావరి నీటిపై ప్రణాళికలు రూపొందించడం, కొత్త పరిశ్రమల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం తమ ప్రభుత్వ విజయాలు అని వివరించారు.ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఇంకా అర్హులైన వారికి త్వరలో కార్డులు అందిస్తామని తెలిపారు. మహిళల కోసం వడ్డీ లేని రుణాలు, శిక్షణ కార్యక్రమాలు, ఇందిర మహిళా శక్తి ద్వారా అనేక పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య, ఆర్డీవో రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలన మరియు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు





**దేవరకొండ, ఆగస్టు 05(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

నల్లగొండ జిల్లా డిండి మండలం గోనబోయినపల్లి గ్రామంలోస్థానికగ్రామపంచాయతీ కార్యాలయం వద్ద డిండి సర్కిల్ పోలీసు ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలన మరియు సైబర్ నేరాలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బీసన్న, డిండి ఎస్ఐ బాలకృష్ణ లు హాజరయ్యారు. ఎస్ఐ బాలకృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న సమాజంలో ప్రతి చిన్న పని కూడా సెల్ ఫోన్ మీదనే ఆధారపడి ఉన్నదని , దీనిని అదునుగా చేసుకొని సైబర్ నేరగాళ్లు మన బ్యాంకు ఖాతా నుండి నగదును అపహారించడం, యువత మద్యానికి బానిస కాకుండా ఉండాలని, అలాగే బెట్టింగ్ యాప్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చాలామంది యువత బెట్టింగ్ యాప్లో నగదును పోగొట్టుకొని ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. సీఐ బీసన్న మాట్లాడుతూ, యువత మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు, మద్యపానం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడటం జరుగుతుందని అలాగే గ్రామీణ ప్రాంతంలో ప్రజలందరూ సోదర భావంతో కలిసి ఉంటారు రాబోయే గ్రామపంచాయతీ ఎలక్షన్ సమయం లో ఎలాంటి తగాదాలు ఘర్షణలు లేకుండా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోనబోయినపల్లి గ్రామపంచాయతీ పోలీస్ అధికారి హుస్సేన్, డిండి పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పతి ఇంటికీ బీజేపీ సంక్షేమం



**సంగారెడ్డి, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

బీజేపీ మహాసంపర్క్ అభియాన్‌లో భాగంగా సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం తోటకూర మండలం కొర్పోల్ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశం సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలను, పాలన వైఫల్యాలను ప్రజల ముందుంచారు. కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సంఘప్ప, ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్, మండల అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్, ప్రవీణ్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి యుఎస్పీసి ధర్నా



**యాదాద్రి, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి యుఎస్పీసి ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ముక్కెర్ల యాదయ్య, టి.వీరభద్రం, జి.లక్ష్మీనరసింహారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పీఆర్సీని 1 జూలై 2023 నుంచి అమలు చేయాలని, పెండింగ్ డీఏలు చెల్లించాలని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 5571 పిఎస్ హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయాలని, బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కోరారు. జీఓ 317 వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపించాలని, జీఓ 25ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు 29 రోజుల జీతం చెల్లించాలని, గెస్ట్, అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు 23న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తామని నేతలు హెచ్చరించారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మెతుకు సైదులు, మైలారం సత్తయ్య, ఎస్.భాస్కర్, సి.హెచ్.లక్ష్మి, ఎ.వెంకటాచారి, శ్రీనివాసు, బిక్షపతి, దశరథ, కె.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆపద మిత్ర శిక్షణ విజయవంతం

**300 మంది వాలంటీర్లకు విపత్తు నిర్వహణపై శిక్షణ**



**కరీంనగర్, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు, రోడ్డు ప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు "ఆపద మిత్ర" శిక్షణ కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా నిర్వహించారు. మూడు బ్యాచీలుగా 300 మంది వాలంటీర్లకు 12 రోజులపాటు శిక్షణ ఇచ్చినట్లు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.బీసీ స్టడీ సర్కిల్‌లో జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కళాశాల విద్యార్థులు, ఎన్‌సీసీ వాలంటీర్లు, వివిధ శాఖల ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శిక్షణ పొందారని చెప్పారు. విపత్తుల సమయంలో ప్రథమ చికిత్స, రెస్క్యూ ఆపరేషన్లపై నైపుణ్యాలను నేర్పినట్లు వివరించారు.జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మెడికల్, ఫారెస్ట్, ఎక్సైజ్, పోలీస్, సైబర్, అగ్రికల్చర్ తదితర శాఖల ఆధ్వర్యంలో వాలంటీర్లు పకడ్బందీ శిక్షణ పొందారని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో విపత్తుల సమయంలో వీరి సేవలు కీలకంగా ఉంటాయని పేర్కొన్నారు.

# శ్రావణమాసంలో వెంకటేశ్వర స్వామి వ్రతం నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం

**రైల్వే కోడూరు, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రైల్వేకోడూరు మండలం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి బాలాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళా మండలి వారిచే శ్రావణమాసంలో ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి వ్రతం ఆలయ బ్రహ్మ శర్వాన స్వామి ఈ కార్యక్రమం చేయడం జరిగినది. మొదట వినాయకుడికి విగ్నేశ్వర పూజ నవగ్రహారాధన కలిసస్థాపన అభిషేకం అనంతరం వెంకటేశ్వర స్వామి వ్రతం నిర్వహించడం జరిగినది. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొనడం జరిగినది అనంతరం ప్రసాద0 వినియోగం చేయడం జరిగినది.